ప్రకాశం జిల్లా తేది:24.03.2022

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన యర్రగొండపాలెం రియల్టర్ మరియు వ్యాపారవేత్త అచ్యుత ఆదినారాయణ హత్యా కేసును చేదించిన ప్రకాశం జిల్లా పోలీసులు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, IPS గారి స్వీయ పర్యవేక్షణలో ఈ మర్డర్ కేసును ఛేదించడం జరిగింది. ప్రకాశం జిల్లా SP శ్రీమతి మలిక గార్గ్, IPS గారి మార్గ దర్శకత్వం లో OSD శ్రీమతి. K.చౌడేశ్వరి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారి అచ్యుత ఆదినారాయణ మర్డర్ కేసు లో కుట్రకు పాల్పడిన కిరాయి మర్డర్ చేసిన మరియు హత్యకు సహకరించిన వారిని అరెస్ట్ చెయ్యడం జరిగింది.

ఛేదించిన కేసుల యొక్క వివరాలు:

1)Cr.No.49/2022 U/s 302,307,324,120(b) r/w 34 IPC of యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ (7 గురు ముద్దాయిలని అరెస్ట్ చెయ్యడం జరిగింది).

నేరం జరిగిన తేదీ: 16. 03. 2022న సాయంత్రం 06.30 గంటలకు యర్రగొండపాలెం గోశాలకు వెళ్ళు రోడ్డులోని ఇటుకల బట్టి దగ్గర.

2. Cr.No.38/2022 U/s 307, 120(b), r/w 34 IPC altered from 337 IPC of యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ (పై కేసులో 7 గురు ముద్దాయి లలో జలగిరి రామకృష్ణ తప్ప మిగిలిన 6 గురు మరియు తోట్ల మస్తాన్ రెడ్డి ఈ కేసులో ముద్దాయిలు).

నేరం జరిగిన తేదీ: 20. 02. 2022 మధ్యాహం 2 గంటలకు మాచర్ల రోడ్, బ్రహ్మంగారి గుడి సమీపంలో, యర్రగొండపాలెం.

మర్డర్ కేసు ఫిర్యాది:- అచ్యుత సుజాత భర్త ఆదినారాయణ, 35 సంవత్సరాలు, వేగినాటి కోటయ్య నగర్, యర్రగొండపాలెం.

ముద్దాయిల వివరములు

1).కందూరి గురు ప్రసాద్ రామయ్య,40 సంవత్సరాలు, ఆంజనేయస్వామి గుడి పక్కన రోడ్డు, యర్రగొండపాలెం. 2)కానాల వెంకట నారాయణ రెడ్డి @ వెంకట రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి, 39 సంవత్సరాలు, రైల్వే స్టేషన్ దగ్గర, కొత్త కృష్ణ పురం, కర్నూల్ ( ఇతని పై కర్నూల్ లో మూడు excise కేసులు కలవు ),3)పోలిశెట్టి అశోక్ త్నద్రి వెంకటేశ్వర్లు, 33 వైరస్, శ్రీరామ్ నగర్, కర్నూల్. (ఇతని పై 7 excise కేసులో కర్నూల్ లో కలవు),4)జలగిరి రాజశేఖర్ తండ్రి సుంకన్న, 34 సంవత్సరాలు, అమలాపురం, అత్తకూరు మండల్, కర్నూల్, ప్రస్తుతం తిరుమలగిరి గుట్ట, యర్రగొండపాలెం. 5)జలగిరి రామకృష్ణ తండ్రి సుంకన్న, 34 సంవత్సరాలు,అమలాపురం, అత్తకూరు మండల్, కర్నూల్, ప్రస్తుతం తిరుమలగిరి గుట్ట, యర్రగొండపాలెం.6)జగన్నాథం మస్తాన్ తండ్రి పెద్ద తిరుపతయ్య, 30 సంవత్సరాలు, చైతన్య నగర్, రాళ్లవాగు, యర్రగొండపాలెం. 7)దిగుమర్తి ఆదినారాయణ @ DL తండ్రి సీతారామయ్య, 39 సంవత్సరాలు, ధర్మవరం, దుర్గి, గుంటూరు జిల్లా, ప్రస్తుతం దుర్గి లాడ్జి పక్కన, యర్రగొండపాలెం.

నేరం జరగడానికి గల కారణాలు మరియు నేరం జరిగిన తీరు:-

ఈ కేసులో చనిపోయిన అచ్యుత ఆదినారాయణ యర్రగొండపాలెం బస్సు స్టాండ్ సమీపంలో రియల్ ఎస్టేట్ మరియు స్టీల్ వ్యాపారం చేస్తుంటాడు. ఈ ఆదినారాయణకి సుబ్రహ్మణ్యం అను వ్యక్తికీ 2 ఎకరాల భూమి విషయం లో 14 సంవత్సరాల నుండి సివిల్ తగాదాలు కలవు. ఈ విషయమై చనిపోయిన ఆదినారాయణ 1 1/2 సంవత్సరాల క్రితం కుందూరి గురుప్రసాద్ దగ్గరకు వెళ్లి సెటిల్మెంట్ కు సుబ్రహ్మణ్యంను పోలీస్ స్టేషన్ కు పిలిపించి న్యాయం చేయమని యర్రగొండపాలెం SIని కోరగా అప్పుడు పోలీస్ వారు ఇది సివిల్ మేటర్ అని ఆదినారాయణకు మరియు సుబ్రహ్మణ్యం కు తెలియపరచి, గొడవలు పడవద్దు అని చెప్పి ఏదయినా ఉంటే పెద్దల సమక్షం లో మాట్లాడుకోండి అని చెప్పారు. అంతట గురు ప్రసాద్ తండ్రి రామయ్య మరియు స్థానిక పెద్దల సమక్షం లో సుబ్రహ్మణ్యం ను ఆదినారాయణ ను కూర్చోబెట్టి, ఆదినారాయణకు 1. 25 ఎకరాల భూమి మరియు సుబ్రహ్మణ్యం కు 75 సెంట్ల భూమి తీసుకొనేలాగా కోర్ట్ లో కేసులో ఉపసంహరించుకునే విధంగా పెద్ద సమక్షంలో అంగీకారం కుదిరింది. అయితే సుబ్రహ్మణ్యం దగ్గర నుండి గురు ప్రసాద్ మరియు అతని పార్టనర్స్ 75 సెంట్ల భూమిని కొనుగోలుచేసినారు. తరువాత ఆదినారాయణను కోర్ట్ లో కేసు

ఉపసంహరించుకోమనగా దానికి ఆదినారాయణ సెటిల్మెంట్ నాకు ఇష్టం లేదు, 2 ఎకరాల భూమి మరియు కోర్ట్ ఖర్చులు ఇస్తేనే కేసు ఉపసంహరించుకుంటాను అన్నాడు. దాంతో గురు ప్రసాద్, అతని పార్టనర్స్ మస్తాన్ రెడ్డి లు లాయర్ దగ్గరకు సుబ్రహ్మణ్యం ను తీసుకోని వెళ్లి ఆదినారాయణ లక్ష రూపాయలు ఇచ్చి చేసుకున్న అగ్రిమెంట్ పై హై కోర్ట్ లో పిటిషన్ వేసినారు. దానిపై హైకోర్ట్ వారు సుబ్రహ్మణ్యం మరియు అతని కుటుంబ సభ్యులకు ఫేవర్ గా 2 ఎకరాలు భూమి పై హక్కు ఉన్నట్లు జడ్జిమెంట్ ఇచ్చారు. తరువాత గురు ప్రసాద్, మస్తాన్ రెడ్డి లు సుబ్రహ్మణ్యం చేత 2 ఎకరాల భూమిని వారు పార్టనర్స్ గా రిజిస్ట్రేషన్ చేయించుకొని, కొనుగోలు చేసినారు. దాంతో చనిపోయిన ఆదినారాయణ, గురుప్రసాద్, మస్తాన్ రెడ్డి మరియు వారి పార్టనర్స్ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, వివరాలు సేకరించి అందులో కొన్ని అసైన్డ్ భూములు ను మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు ప్లాట్స్ గా వేసి, అమ్మినట్లు వివరాలు సేకరించి హై కోర్ట్ లో వేసినాడు. కోర్ట్ వారు అసైన్డ్ భూములు ను కొనడానికి అమ్మడానికి గాని ఎవరికి హక్కు లేదని, వాటిని రెవిన్యూ అధికారులు స్వాధీనపరుచుకోమని ఉత్తర్వులు ఇవ్వగా సదరు కొన్నవారు, తమ డబ్బు వెనక్కు ఇవ్వమని మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లపై ఒత్తిడి చెయ్యగా, దానికి కారణం ఆదినారాయణ అని అతనిని చంపి వేస్తె ఎటువంటి సమస్య ఉండదని, మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు ఆలోచించుకొని, గురు ప్రసాద్ వద్ద ట్రాన్స్పోర్ట్ కు బొలెరో లు తిప్పుకొని జగన్నాథం మస్తాన్ ను పిలిపించి ఆదినారాయణ మమ్ములను మానసికంగా, ఆర్థికంగా చాల ఇబ్బదులు పెడుతున్నాడు, అతనిని చంపాలి ఎంత ఖర్చు అయినా పర్వాలేదు, ఎవరినైనా మాట్లాడు అని అడుగగా అప్పుడు జగన్నాథం మస్తాన్ తన దగ్గర బొలెరో వాహనంకు డ్రైవర్ గా పనిచేస్తున్న తన బంధువు అయిన జలగిరి రాజశేఖర్ తో ఈ విషయం చెప్పి, ఆదినారాయణ ను చంపడానికి నీకు ఇష్టం అయితే వాళ్ళ నీకు చాల డబ్బులు ఇస్తారు అని చెప్పగా, అంతట జలగిరి రాజశేఖర్ తన మేనమామ కొడుకు అయిన పోలిశెట్టి అశోక్, కర్నూల్ కు ఫోన్ చేసి విషయం చెప్పగా, గత నెల ఫిబ్రవరి 16 వ తేదీన కర్నూల్ నుండి పోలిశెట్టి అశోక్, వెంకటరెడ్డి లు యర్రగొండలపాలెం వచ్చి, మస్తాన్ రెడ్డి మరియు గురు ప్రసాద్ లను లాడ్జి లో కలువగా, మస్తాన్ రెడ్డి తో వెంకటరెడ్డి మర్డర్ చేయడానికి 20 లక్షల రూపాయలు కిరాయి అడుగగా దానికి మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు అంగీకరించి ముందు ఆదినారాయణ చనిపోవడమే మాకు కావాలి, ఎంత అయినా పర్వాలేదు అని ఆదినారాయణ ఎక్కడెక్కడ తిరుగుతాడు, ఏ ఏ ప్రాంతాలలో తిరుగుతాడు అన్ని వివరాలు అశోక్, వెంకటరెడ్డి కి తెలియ చేసి ఆ ప్రాంతాలను చూపించమనగా, సదరు పనికి లక్ష్మి నారాయణ ను పురమాయించగా వాటిని చూపించడం జరిగింది. మరల రాత్రికి వీరంతా కుంట లో కలువగా మస్తాన్ రెడ్డి వారిని ఏవిధం గా ఆదినారాయణ ను చంపుతారు అని అడుగగా వెంకట రెడ్డి కారు తెచ్చి ఆక్సిడెంట్ చేసి చంపితే ఎవ్వరికీ అనుమానం రాదు, ఆక్సిడెంట్ కేసు గా అనుకుంటారు అని కారు కావాలంటే అడ్వాన్స్ కావాలి అని అడుగగా దానిపై మస్తాన్ రెడ్డి, గురు ప్రసాద్ లు లక్ష రూపాయలు వెంకట రెడ్డి కి ఇవ్వగా అందులో 30,000/- అశోక్ కు మరియు 20,000/- రాజశేఖర్ కు ఇచ్చాడు. తరువాత తేదీ 19. 02. 2022 ఉదయం వెంకట రెడ్డి, అశోక్ లు XUV car No. TS 09 UC 7980 నలుపు కలర్ కారు యర్రగొండపాలెం తెచ్చి, రాజశేఖర్ మరియు మస్తాన్ తో ఆదినారాయణ కదలికలు తెలుసుకుంటూ రెడీ 20. 02. 2022 వ తేదీ మధ్యాహ్నం ఆదినారాయణ మాచర్ల రోడ్డు లో బ్రహ్మం గారి గుడి సమీపం లో ఒక గృహ ప్రవేశానికి వెళ్లుచుండగా గమనించిన రాజశేఖర్, అశోక్ ఫోన్ ద్వారా వెంకట రెడ్డి కి చెప్పగా, వెంకట రెడ్డి మాచర్ల రోడ్డు అటవీ శాఖ ఆఫీస్ వద్ద నుండి ఆదినారాయణ బైక్ పై వెళ్లుచుండగా వెంబడించి గృహప్రవేశ ఇంటి వద్ద కు చేరేసరికి వెంకట రెడ్డి ఆదినారాయణ ను చంపాలనే ఉద్దేశ్యం తో కారు తో గుద్దగా ఆదినారాయణ రోడ్డు ప్రక్కన పడిపోగా, వెంకట రెడ్డి కారు తో పారిపోయాడు, దీనిపై యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లో ఆక్సిడెంట్ కేసు గా నమోదు అయింది. దాంతో కానాల వెంకట నారాయణ @ వెంకట రెడ్డి, అశోక్, లను కారు తో సహా స్టేషన్ కు తీసుకురాగా అశోక్ పోలీస్ వారితో వెంకటరెడ్డి కారును ప్రొద్దుటూరు లో 20 వ తేదీ రాత్రి ఇచ్చి యర్రగొండపాలెం లో చిన్న ఆక్సిడెంట్ జరిగింది , నేను బెంగుళూరు వెళ్లి వస్తాను అని కారు నాదగ్గర ఉంచామన్నారు అని పోలీస్ లకు చెప్పాడు. తరువాత వెంకట రెడ్డి కి పోలీస్ వారు విచారించగా తాను హైదేరాబద్ నుండి కర్నూల్ కు వెళ్లుచుండగా, యర్రగొండపాలెం వచ్చు సరికి కారు ఒక మోటార్ సైకిల్ కు తగిలిందని, నేను బెంగుళూరు కి వెళ్ళవలసి వుంది కారు ను ఆపకుండా ప్రొద్దుటూరు వెళ్లి కారు అశోక్ కి ఇచ్చాను అని అబద్దాలు చెప్పి, వాస్తవాలు దాచిపెట్టాడు. ఆ తరువాత మరల మస్తాన్ ద్వారా రాజశేఖర్ ను, వెంకట రెడీడ్ ని, అశోక్ ను రమ్మను మస్తాన్ రెడ్డి పిలువగా 13 వ తేదీ రాత్రి అశోక్ కర్నూల్ నుండి యర్రగొండపాలెం రాగ, తరువాత 14 తేదీ ఉదయం వెంకట రెడ్డి యర్రగొండపాలెం వచ్చి గురు ప్రసాద్, మస్తాన్ రెడ్డి లను

కలువగా ఒక లక్ష రూపాయలు మస్తాన్ రెడ్డి ఖర్చులకు వారికీ ఇవ్వగా ఆ రోజు వెంకట రెడ్డి, అశోక్, రాజశేఖర్, రాజశేఖర్ అన్న రామకృష్ణ లు ఆదినారాయణ అన్న ను చంపుటకు మూడు కత్తులు కొలిమి వద్ద కొనుగోలు చేసారు, కారం ను కిరాణా షాప్ లో కొనుగోలు చేసారు. తరువాత ఆదినారాయణ కదలికలపై రాజశేఖర్ తిరుగుతూ మస్తాన్ మరియు మస్తాన్ రెడ్డి దగ్గర నుండి సమాచారం తీసుకుంటూ తేదీ 15.03. 2022 న ఆదినారాయణ విజయవాడ నుండి త్రిపురాంతకం వచ్చి బస్సు మారతాడని మస్తాన్ రెడ్డి, మస్తాన్ ద్వారా అశోక్, రాజశేఖర్ కు తెలియపరచగా, వీరంతా త్రిపురాంతకం హై వే జంక్షన్ వద్ద మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు కాపు కాయగా అతను రానందున మరల అక్కడ నుండి బయలు దేరి యర్రగొండపాలెం బస్సు స్టాండ్ కు వచ్చి రాత్రి 10 గంటల వరకు ఉండగా ఆదినారాయణ రాలేదు.

తరువాత తేదీ 16.03.2022 మధ్యాహ్నం 04. 00 గంటలకు మస్తాన్ రెడ్డి జగన్నాథం మస్తాన్ కు ఫోన్ చేసి ఆదినారాయణ గోశాలకు వెళ్లే అవకాశం వున్నది అని చెప్పగా, ఆ విషయం మస్తాన్ అశోక్, రాజశేఖర్ లకు చెప్పగా వెంటనే వెంకట రెడ్డి, అశోక్, రాజశేఖర్, రామకృష్ణ లు గోశాలకు వెళ్లే రోడ్డు లో ఇటుకల బట్టి కి ఎదురుగా వున్న ఖాళీ స్థలం లో కాపు కాచి రాజశేఖర్ బైక్ ను ఇటుకల బట్టి దగ్గర పెట్టి ఉండగా ఆదినారాయణ నారాయణ సింగ్ అను వ్యక్తి ని తన బైక్ పై ఎక్కించుకొని గోశాలకు వెళ్లి తిరిగి సాయంత్రం 6. 30 గంటలకు గోశాల నుండి తిరిగి వచ్చుచుండగా ఒకరు పొలం దగ్గర ఉండగా , ముగ్గురు ఆదినారాయణ ను అడ్డుకొని, వెనుక వున్నా వ్యక్తి ని ఒకరు పీక పట్టుకొని నెట్టుకుంటూ సైడ్ కాలువలో పడవేసి, ఆదినారాయణ కళ్ళల్లో రామకృష్ణ కారం కొట్టగా అశోక్, వెంకట రెడ్డి లు వెనుక నుండి వచ్చి వెంకటరెడ్డి కత్తితో ఆదినారాయణ ను తల వెనుక వీపు వైపు ఇష్టం వచ్చినట్లు నరకగా, తరువాత వెనుక కూర్చున్న వ్యక్తిని తీసుకోని ప్రక్కకు వెళ్లిన రాజశేఖర్ కూడా వచ్చి కత్తి తో నరికాడు. తరువాత అందరు పక్కన వున్న బండ రాళ్లను తీసుకొని ఆదినారాయణ ఇంకా బ్రతికే ఉన్నదేమో అనుకోని అనుమానం తో ముఖం పై బలం గా కొట్టారు, ఆదినారాయణ చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత వీరంతా కత్తులు తీసుకొని మోటార్ సైకిల్ పై ముగ్గురు, చేలల్లో ఒకరు నడుచు కుంటూ వెళ్లిపోయారు.

తేదీ 23. 03. 2022 వ తేదీ ఉదయం సమాచారం పై ముద్దాయిలను కుంట ఒక హోటల్ గాడి లో అరెస్ట్ చేసి, 4 సెల్ ఫోన్ లు సీజ్ చేసి కిరాయికి వచ్చిన ముద్దాయిల సమాచారం పై గోశాల కొండ వెనుక మూడు కత్తులను స్వాధీనపరుచుకోవడమైనది. ఆదినారాయణ ను చంపిన నలుగురు తమ బట్టలను అనగా ఆదినారాయణ ను చంపినప్పుడు వేసుకున్న బట్టలను గోశాల కొండ వెనుక కత్తులను పడవేసిన ప్రాంతం లో కాల్చివేశారు.

స్వాధీన పరుచున్న వస్తువులు:1)5 సెల్ ఫోన్లు,2)మూడు కత్తులు,3)ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్

ఈ కేసులో దిశా DSP A.పల్లపు రాజు, CCS ఇన్స్పెక్టర్ K. వెంకటేశ్వరావు, గిద్దలూరు C.I Md. ఫిరోజ్ మరియు సిబ్బంది IT Core Team దర్యాప్తులో పాల్గొన్నారు.




PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE